

Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

మంగళవారం, 01 అక్టోబర్ 2024

పేజీలు: 06


## కామారెడ్డి ఆసుపత్రిలో
## లింగంపేట్ వాసి ఉరి వేసుకొని ఆత్మహత్య

లింగంపేట్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్

లింగంపేట మండల కేంద్రానికి చెందిన లింగాల సాయిలు (55) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన



వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గత 15 రోజుల క్రితం కుడి చేయి బొటన వేలుకు పేడు గుచ్చుకోవడంతో వేలు నుండి మణికట్టు వరకు ఇన్ఫెక్షన్ అయింది. చికిత్స నిమిత్తం నెల 23 న కామారెడ్డి జీవదన్ హాస్పిటల్ చేరాడు. చికిత్స అనంతరం ఈనెల 25న డిశ్చార్జ్ చేసినారు. మళ్లీ వేలు నొప్పిగా ఉండడంతో ఈనెల 29 ఆదివారం జీవన్ ఆస్పత్రిలో అడ్మిట్ అయి మొదటి అంతస్తులు ఒక రూమ్ లో ఉన్నారు. గాయమైన పుండు తక్కువకానందున ఎన్ని పైసలు ఖర్చు అయితాయో అని మళ్లీ పని చేసు కోగలుగుతానో లేదో అని ఆసుపత్రి బాత్రూంలో సీలింగ్ కు రుమాలతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. మృతి భార్య లింగాల స్వరూప ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## పరువు నష్టం కేసు నమోదు చేస్తా

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 30

తనపై ఇలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పరువు నష్టం కేసు నమోదు చేస్తానని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. ఆయన ప్రకటనలో తెలుపుతూ., రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెంజల్ మండలంలోని వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు క్రాప్ డిజిటల్ సర్వేను చేపట్టకపోవడంతో జిల్లా వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని రెంజల్ మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. విస్తీర్ణస్థాయి అధికారులు వారి జిల్లా యూనియన్ నాయకుడైనటువంటి భాస్కర్ నాయక్ ఫిర్యాదు చేశారు. విషయాన్ని పూర్తిగా తెలుసుకోకుండా జిల్లా యూనిట్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, పత్రికలో ప్రకటించి వాటిని వాట్సాప్ గ్రూపులో తప్పుడు ప్రచారం చేయటం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ విషయంపై జిల్లా వ్యవసాయ అధికారికి, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పరువు నష్టం దావా కేసు నమోదు చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి తెలిపారు.


సూర్య (నేటి దిన పత్రిక)లో

రిపోర్టర్స్ కావలెను.

నసరుల్లాబాద్, రామారెడ్డి, తాడ్వాయి, మహమ్మద్ నగర్, పెద్ద కొడపగల్, బిచ్కుంద, జుక్కల్ మండలం, దోమకొండ, మద్నూర్ లలో రిపోర్టర్స్ కావలెను..

సంప్రదించండి

7207010600, 9849110524


## అక్రమ మద్యం, గంజాయి రవాణ, కల్తీ కల్లుపై ఉక్కుపాదం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

### మోర్తాడ్, భీంగల్, ఆర్మూర్ ఎక్సైజ్ స్టేషన్ల నూతన భవనాలకు ప్రారంభోత్సవాలు





నిజామాబాద్ ( ఆర్మూర్ ), సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్

ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి పల్లెలో గంజాయి, ఆల్ప్రాజోలం, గుడుంబా వంటి మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల ఆనవాళ్లు లేకుండా ఉక్కుపాదం మోపాలని మంత్రి ఆదేశించారు. గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ మద్యం, గంజాయి రవాణా, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటి తనిఖీ కోసం హైదరాబాద్ నుండి ప్రత్యేక బృందాలను పంపిస్తామని మంత్రి వెల్లడించారు. ప్రత్యేక బృందాల తనిఖీల్లో ఎక్కడైన గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు పట్టుబడితే, సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్, భీమ్గల్, ఆర్మూర్ లలో నూతనంగా నిర్మించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ భవనాలను జిల్లా ఇంచార్జి మంత్రి అయిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో గడిచిన ఐదేళ్ల వ్యవధిలో ఎన్ని కేసులు నమోదయ్యాయి, ఎంతమందికి శిక్షలు ఖరారయ్యాయి, స్థానికంగా గంజాయి సాగు, మాదకద్రవ్యాల రవాణా తదితర అంశాల గురించి ఎక్సైజ్ అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ వ్యాప్తంగా ప్రతి పల్లెలో గంజాయి, ఆల్ప్రాజోలం, గుడుంబా వంటి మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల ఆనవాళ్లు లేకుండా ఉక్కుపాదం మోపాలని మంత్రి ఆదేశించారు. అక్రమ మద్యం, గంజాయి నియంత్రణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గత

2

## కల్తీ కల్లు జోరు....... ప్రజలు బేజారు...

### నిద్రమత్తులో ఎక్సైజ్ అధికారులు పట్టించుకోని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్





కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 30

కామారెడ్డి జిల్లాలో జోరుగా కల్తీకల్లు దందా అధికారుల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా సాఫీగా జరుగుతుంది. కల్లు ముస్తేదారులకు భయం లేకుండా పోయింది. మాహ అంటే ఎక్సైజ్ అధికారులు సాంపిల్స్ తీసుకెళ్తారు. తూతూ మంత్రంగా తనిఖీలు చేసి ముస్తదారులకు వంతపడుతున్నారు. పట్టణంలో జోరుగా కల్తీకల్లు అక్రమంగా తయారు చేసి సంబంధిత దుకాణాలలో యధేచ్చగా అమ్ముతున్నారు. దీనిలో భాగంగా ప్రజలు బానిసలై చివరకు రోగాలా బారిన పడి ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్నారు. ఎలా చనిపోయిన డాక్టర్లు అనారోగ్యంతో చనిపోయారని నిర్ధారణ చేస్తున్నారు. కల్లు మాయలో పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. యువత కల్తీకల్లుకు బానిసలు అవుతున్నారు. కల్లు ముస్తాదారులు కోట్ల రూపాయలు గడిస్తున్నారు. అందులో అధికారులకు వేలాది రూపాయలు ముట్ట చెబుతున్నారు. చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. విజిలెన్స్ పేరిట వారు కూడా తూతూ మంత్రంగా కొన్ని శాంపిల్స్ మాత్రమే సేకరించి అందులో ఎటువంటి కల్తీ లేదని నిర్ధారణ చేసి కళ్ళు మూస్తే దారులకు వంత పాడుతున్నారు. కళ్ళు తయారీలో అందుబాటులో లేకుండా అపరిశుభ్రమైన నీటిని చెరువులు, కుంటల నుండి సేకరించి వాటి ద్వారా కల్లు తయారీ చేస్తున్నారు. వివిధ మత్తు పదార్థాలతో పాటు అల్ఫా జోలం, చక్రీం, కుంకుడుకాయల రసం, వివిధ రకాల మత్తు పదార్థాల రసాయనాయకులు కలిపి కల్తీ కల్లును తయారు చేస్తున్నారు. కల్లులో జంతువుల అవశేషాలు పరిధిలోని స్థానిక మున్సిపల్ పరిధిలో

2

# అక్రమ మద్యం, గంజాయి రవాణ, కల్తీ కల్లుపై ఉక్కుపాదం

## మంత్రి జూపల్లి కృష్ణారావు

( మొదటి పేజీ తరువాయి )





ప్రభుత్వ హయాంలో ప్రజలు మద్యానికి బానిసై వేలాది కుటుంబాలు ఆగమైనాయని మంత్రి జూపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. అనధికార మద్యం షాపులను ప్రోత్సహించారని, వేలాదిగా బెల్టు షాపులు వెలిశాయని ఆక్షేపించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తమ ప్రభుత్వం అక్రమ మద్యం, గంజాయి, కల్తీ కల్లు నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. బాల్కొండ నియోజకవర్గంలో పకడ్బందీగా అక్రమ మద్యం, గంజాయి రవాణాను అరికట్టారని ఎక్సైజ్ అధికారుల పనితీరును మంత్రి అభినందించారు. మంత్రి వెంట నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# జీవధాన్ పాఠశాలలో జరిగిన ఘటన దురదృష్టకరం.

- ఆందోళనకు సహకరించిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 30**

కామారెడ్డి పట్టణంలోని జీవధాన్ పాఠశాలలో జరిగిన ఘటన చాలా బాధాకరమని షబ్బీర్ అలీ అన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ., జీవధాన్ పాఠశాలలో ఆరేళ్ళ చిన్నారి పై లైంగిక దాడి కేసు విషయంలోతైన విచారణ చేపట్టి దోషిగా తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మీడియా ద్వారా తనకు విషయం తెలిసి బాధపడ్డానన్నారు. ఈ విషయమై జిల్లా ఇంఛార్జి మంత్రి కూడా ఆరా తీశారని తెలిపారు. కొందరు ఆకతాయిలు సోషల్ మీడియాలో అమ్మాయి చనిపోయిందని దుష్ప్రచారం చేశారు. దీంతో పాఠశాలలో జరిగిన ఆందోళనలో కొందరు అల్లరి మూకలు పోలీసుల పై రాళ్లదాడికి పాల్పడ్డారని, ఈ దాడిలో సీఐ చంద్రశేఖర్ రెడ్డి తలకు గాయం కాగా, ఎస్సై రాజారాం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హెడ్ కానిస్టేబుల్ హజారుద్దీన్ కు కాలు విరిగిందన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై మరియు సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ, ఐజీలను కోరారు. అమాయక యువకుల పై విద్యార్థుల కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేయొద్దని, అలా చేస్తే భవిష్యత్తులో వారికి ఉద్యోగాల విషయంలో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. పాఠశాలలో ఆందోళన నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం సూచన మేరకు పిల్లలను



తీసుకెళ్లడానికి వచ్చిన తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారన్నారు. కామారెడ్డి శాంతియుతంగా ఉందని, ఇది కమ్యూనల్ ఇష్యు కాదన్నారు. ఇలాంటి వార్తల సేకరణలో మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఘటనకు సంబంధించి కొన్ని ఛానళ్లలో అత్యాచారం జరిగిందని, మరికొన్ని ఛానళ్లలో అత్యాచారయత్నం అని కొన్ని చానల్లో లైంగికదాడి అని వివిధ రకాలుగా వచ్చిందని, ప్రజలు దేనిని నమ్మాలన్నారు. వార్తల సేకరణలో తొందరపాటు జరగకుండా చూడాలని కోరారు. కొద్దిపాటి ఆలస్యమైన వాస్తవాలు మాత్రమే సేకరించి ప్రచురించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పండ్ల రాజు, కామారెడ్డి మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్లు అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఇందూర్ మహాధర్నాలో ఎడపల్లి బిజెపి నాయకులు.

**ఎడపల్లి, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరుని లడ్డూ ప్రసాదం అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, హిందూ సనాతన ధర్మ బోర్డు ఏర్పాటు చేయాలని, దేవాదాయ శాఖ ను రద్దు చేయాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఇందూర్ జిల్లా చేపట్టిన మహా ధర్నాలో ఎడపల్లి బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రామచందర్ ( అన్నా సెట్ )మల్లెపూల శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.



# కల్తీ కల్లు జోరు. ప్రజలు బేజారు.

( మొదటి పేజీ తరువాయి )

అడ్లూరు గ్రామంలోజంతువుల అవశేషాలు కల్లు సీసాలో బయటపడటం కలకలం రేపుతుంది. కల్లు ప్రియులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. కల్లు సేవించి ప్రజలు మత్తులో ఉంటే ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో తూగుతున్నారు. దీనిపై వివిధ కుల సంఘాల నాయకులు స్పందించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కల్లు పై ప్రత్యేకమైన డ్రైవ్ చేపట్టాలని పలువురు కుల సంఘాల నాయకులు కోరుతున్నారు. ప్రత్యేకంగా కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పై అధికారులు స్పందించి కల్తీ కల్లు ని ఆపివేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సిద్దుల గుట్టను సందర్శించిన మంత్రి..

## భక్తుల సౌకర్యార్థం 50 లక్షల నిధులు మంజూరు.





**ఆర్మూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

ఆర్మూర్ నవనాథ సిద్దలగుట్ట ఆలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల ప్రకృతిని ఆస్వాదించారు. చక్కటి వాతావరణంలో అద్భుతమైనటువంటి నిర్మాణాలు చేపట్టడాన్ని అభినందించారు. ఆలయానికి వచ్చి భక్తుల అవసరాల అభివృద్ధి కోసం ప్రజల సౌకర్యార్థ నిమిత్తం 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఆర్మూర్ సిద్దలగుట్ట పర్యాటక కేంద్రాన్ని సంతరించుకుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఎంపీ మల్లు రవి

**బిక్కనూర్, సెప్టెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్** : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి అన్నారు. సోమవారం ఆర్మూర్ వెళ్తూ మండల కేంద్ర శివారులోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు వెంకన్నగారి బాగారెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, గత ప్రభుత్వ హాయంలో అక్రమాలకు గురైన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా ఏర్పాటు చేసి సాహస నిర్ణయం తీసుకున్నారని, హైడ్రా ఏర్పాటును దేశంలోని విపక్షాలు సైతం మెచ్చుకుంటున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తోటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి న్యాయం జరుగుతుందని, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, కేటీఆర్ మతిభ్రమించి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పెట్రోల్ బంక్ యజమాని సహదేవ్ ఉన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఉపవైద్యాధికారి

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 30** : మాచారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా ఉపా వైద్యాధికారి డాక్టర్ ప్రభు కిరణ్ సందర్శించారు. రక్త పరీక్షల ల్యాబ్ లేబర్ రూమ్ మందుల గదులను పరిశీలించారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ప్రతి సబ్ సెంటర్లను విధిగా సందర్శించాలని ఆదేశించారు. మాచారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సతీష్, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్, ఫార్మసిస్టు వెంకట్ ఉన్నారు.



## రైతులకు 500 బోనస్ ను తప్పనిసరిగా అందించాలి

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 30**

ప్రభుత్వం ఇచ్చిన ఆమె మేరకు రైతులకు 500 బోనస్ తప్పనిసరిగా అందించాలని సమావేశంలో తీర్మానం చేపట్టినట్లు సింగల్ విండో చైర్మన్ ఇమ్రాన్ బేగ్ తెలిపారు. సోమవారం రెంజల్ మండలంలోని ప్రాథమిక సహకార సొసైటీ మహాజన సభను సొసైటీ చైర్మన్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. రైతుల మరియు పాలకవర్గ సభ్యుల సమక్షంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానం చేపట్టారు. రైతులకు 500 బోనస్ న తప్పనిసరిగా అందించాలన్నారు. సొసైటీ పరిధిలోని కొంతమంది రైతుల ఆధార్ కార్డు మరియు బ్యాంకు ఖాతాలకు సంబంధించిన పేర్లలో పొరపాట్లు వచ్చిన వాటిని సరి చేసేందుకు అవకాశాన్ని ఇవ్వాలని తీర్మానం చేపట్టారు. రెండు లక్షల వరకు రుణమాఫీ కానీ వారికి వెంటనే రుణమాఫీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు షేక్ ఆఫీజ్, బోర్రవ్వ, ఆకాష్, నాయక్ అలీఖాన్, అంజుమ్ సుల్తానా, కార్యదర్శి రాందాస్, రైతులు రాఘవేందర్, సుభాష్,గంగా కిషన్, భాస్కర్, ఖలిద్ బేగ్, అక్తర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**మోర్తాడ్, సెప్టెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను కళాశాల ప్రిన్సిపాల్ టి. పెద్దన్న ప్రారంభించారు. ప్రతి క్లాస్ నుండి విద్యార్థినిలు తయారు చేసిన బతుకమ్మలను ఒక్కచోట చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళాశాల విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ నూత్యాలు చేసి కాకతీయ కెనాల్ వద్ద నిమజ్జనం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న మాట్లాడుతూ., మన రాష్ట్ర పండగ బతుకమ్మ ప్రపంచ పండగల మారిందన్నారు. పూలను పూజించే సాంప్రదాయం మన దేశంలో తప్ప ప్రపంచ దేశాల్లో ఎక్కడ కనబడదన్నారు. కేవలం మన తెలంగాణ లోనే ఈ సాంప్రదాయం ఉందన్నారు. తెలంగాణ లో బతుకమ్మ పండగకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మహిళలు ఎంతో ఆనందోత్సవాలతో జరుపుకొనే పండగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఆట పాటలతో అలరించిన విద్యార్థినిలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ప్రభుత్వ సలాహదారున్ని కలిసిన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు

**బిక్కనూర్, సెప్టెంబర్ 30, సూర్య మెజర్ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని సోమవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 5వ తేదీ శనివారం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, వైస్ చైర్మన్ స్వామి, కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు చిట్టెడి సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, మాజీ జెడ్పిటిసి నంద రమేష్, డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, నాయకులు సుతారి రమేష్, గోనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై కదం తొక్కిన రైతన్నలు

- గాంధారిలో రైతుల మహాధర్నా.
- షరతులు లేని రుణమాఫీకై డిమాండ్.

**గాంధారి, సూర్య :** రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతు ఐక్యవేదిన ఆధ్వర్యంలో రైతులు గాంధారి మండల కేంద్రంలో సోమవారం మహాధర్నా చేపట్టారు. పార్టీలకు అతీతంగా జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన రైతులు ప్రధాన రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. షరతులు లేకుండా, పట్టపాస్ పుస్తకాలే ప్రామాణికంగా ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ చేయాలనీ డిమాండ్ చేశారు. అదేవిదంగా రైతు భరోసాకు సంబంధించి ప్రతి ఎకరాకు 15 వేల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయాలనీ అన్నారు. జిల్లాలో పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పాడి రైతుల పెండింగ్ పాల బిల్లులను విడుదల చేయాలన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ 500 రూపాయలు చెల్లించి కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు.రైతుల మహాధర్నా లో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గాంధారి నెహ్రు చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.రైతుల డిమాండ్లు నెరవేర్చేవరకు తమ ఉద్యమం ఇంకా ఉదృతం చేస్తామని రైతు ఐక్యవేదిక రైతు నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల అఖిలపక్ష నాయకులు శివాజీ రావు, సర్వాపూర్ సత్యం పటేల్, సత్యం, పొతంగల్ కిషన్ రావు శ్రీకాంత్, కొమ్ముల రమేష్, మల్లేష్ యాదవ్, రెడ్డి రాజులు, మధుసూదన్ రావు, ఫరూక్ రైతులు పాల్గొన్నారు.



## బోధన్ సబ్ కలెక్టర్కు ఏఐపియస్యు వినతి...

- విధులను నిర్లక్ష్యం వహిస్తూ, విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న6 ఎస్సీ హాస్టల్ వాచ్మెన్
- విధులను విస్మరించి,ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఓ విద్యార్థి సంఘం నాయకుడి సంజయ్ తలారితో కలిసి మద్యం సేవిస్తున్న వాచ్మెన్.
- రెగ్యులర్ వాచ్మెన్ సాయిలును వెంటనే విధుల నుండి తొలగించాలి.
- ఏఐపీఎస్యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్.



**బోధన్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :** ఏఐపీఎస్యు బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐపిఎస్యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ., సోమవారం బోధన్ పట్టణంలో గల రాకాసిపేట్ ఎస్సీ బాలుర వసతి గృహం నందు రెగ్యులర్ వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న సాయిలు గత కొంతకాలంగా యు యస్ యఫ్ ఐ విద్యార్థి సంఘ నాయకుడు అండ చూసుకొని తన విధులను విస్మరించి, అర్ధ రాత్రిలో పిల్లలకు రక్షణగా ఉండాల్సిన వాచ్మెన్ ఇతరులతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మద్యం సేవిస్తూ, సాయిలు మరియు అతని కుమారుడు మంగేష్ అలాగే సంజయ్ అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో హాస్టల్కు వెళ్లి పడుకున్న విద్యార్థులను సైతం నిద్రలేపి వారిని అసభ్యకర భావజాలంతో తిట్టడం, కొట్టడం జరగడంతో ఇట్టి విషయం ఏఐపీఎస్సీ విద్యార్థి సంఘం నాయకులకు దృష్టికి రావడంతో నిన్న రాత్రి వారు మద్యం సేవించే సమయాన రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారిని విధులు విస్మరించి ఇక్కడ మద్యం తాగుతూ కూర్చోవడం ఏమిటని ప్రశ్నించగా మా ఇష్టం ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అనే విధంగా నిర్లక్ష్యమైన సమాధానం ఇచ్చారన్నారు. ప్రశ్నించిన తనపై దాడి చేయడం వెంటనే స్థానిక బోధన్ పట్టణ సిఐ కి అర్ధరాత్రి సమయాన ఫిర్యాదు చేయడం జరిగిందని, అలాగే విధులను మరిచి బయటి వ్యక్తులతో కుమ్మక్కై హాస్టల్ గుడ్లను సైతం ఇంటికి తీసుకెళుతూ ప్రశ్నిస్తున్న అక్కడి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందనీ సాయికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నిటిపై సోమవారం బోధన్ డివిజన్ కమిటీ తరపున సబ్ కలెక్టర్ బోధన్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, ఈ విధంగా విధులను మరిచి తప్ప తాగి విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న సాయిలు అనే రెగ్యులర్ ఉద్యోగిని విచారణ జరిపి వెంటనే విధుల నుండి తొలగించాలని బోధన్ డివిజన్ కమిటీ గా డిమాండ్ చేశామన్నారు. లేనియెడల రానున్న రోజుల్లో హాస్టల్ విద్యార్థులను సంఘటితం చేసి పెద్ద ఎత్తున ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సైతం వెనకాడబోమని అన్నారు.




## డీఎస్సీలో లింగంపేట్ వాసికి జిల్లాలో మొదటి ర్యాంకు

**లింగంపేట్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :** లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన కొయ్యల స్వామికి సోమవారం విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో లాంగ్వేజ్ పండిత్ తెలుగులో 79.83 మార్కులు సాధించి జిల్లాలోని మొదటి ర్యాంకు నిలవడంతో అతనిని మండలంలోని పలువురు అభినందించారు.



## ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

సదాశివనగర్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్

ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సదాశివ నగర్ మండలంలోని పద్మాజివాడి ప్రాథమిక సహకార సంఘం అద్వర్యంలో సోమ వారం మహాజన సభను చైర్మెన్ గంగాధర్ అద్యక్షతన నిర్వహించారు. కార్యదర్శి దేవందర్ ఆదాయ, వ్యయలను రైతులకు చదివి వినిపించారు. సభకు సగం మంది డైరెక్టర్లు గైర్హాజర య్యారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పెద్దోనికి ఒక న్యాయమా.. పేదోనికి ఒక న్యాయమా అంటూ రైతులు మండిపడ్డారు.లోన్లు ఓవర్ డ్యూ ఉన్న రైతుల వద్దా ఎందుకు వసూలు చేస్తలెరని రైతులు చైర్మన్ అడిగారు. మీ డైరెక్టర్ ఒకరు ఓవర్ డ్యూ ఉంటె ఆయనకు ఎందుకు వసూలు చేస్తలేరని ప్రశ్నించారు. మహజన సభలో ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయలు ఋణ మాఫీ చేయలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. డ్యూ ఉన్న రైతులు ఎల్టి లోన్లు కట్టి సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ చైర్మన్ కుంట శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ లు రైతులు పాల్గొన్నారు.



## ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆదివారం ప్రాథమికోన్నత పాఠశాల రుద్రారం ప్రధానోపాధ్యాయులు పడిగెల గోవర్ధన్ గుప్తా ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి మండల విద్యాధికారి ఎదుగని వెంకటేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాధికారి ఏదుగని వెంకటేశం మాట్లాడుతూ., ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఉద్యోగుల జీవితంలో విరమణ సహజం అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో పడిగెల గోవర్ధన్ గుప్తా చేసిన సేవలను గుర్తు చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దరాని కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందుతున్న పడిగెల గోవర్ధన్ గుప్తా తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో హాయిగా గడపాలని ఆయన కోరారు. అనంతరం సముద్రాల శ్రీనివాసరావు వడ్డే వెంకటేశ్వరరావు తో పాటు పలువురు వక్తలు, పదవి విరమణ చేస్తున్న పడిగేల గోవర్ధన్ గుప్త చేసిన విద్యార్థి విద్యార్థులకు చేసిన కృషినీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఓ సురేష్, వివిధ పాటశాలల ఉపాద్యాయులు పట్లోల శ్రీనివాస్, వారాల ఆంజనేయులు, నాగం నాగరాజు, ఎం నరేష్, నాయిని వినయ్ కుమార్, షఫీయోద్దిన్, మామిడి రమేష్ కుమార్ పాల్గొన్నారు.



## నీట్ ర్యాంకుల్లో అర్కిడ్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

- ఇద్దరు విద్యార్తినుల ఎంపిక
- కళాశాల ప్రిన్సిపల్ గోవర్ధన్ రెడ్డి

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 30



సునైనా రెడ్డి
స్టేట్ 272 ర్యాంక్



డి. సంజన
స్టేట్ 4148 ర్యాంక్

శుక్రవారం విడుదలైన నీట్ ఫలితాల్లో పాఠశాలకు సంబంధించిన విద్యార్థినులు ఇద్దరు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో 272వ ర్యాంకు సాదించారు.ఆర్కిడ్స్ పాఠశాలలో కామారెడ్డి లో చదివిన సునైనా రెడ్డి పదవ తరగతిలో 10/10 జిపి సాధించి పాఠశాల టాపర్గా నిలిచారు. అనంతరం ఇంటర్మీడియట్లో బైపిసి హైదరాబాదులో శ్రీ చైతన్య కళాశాలలో బైపిసి లో 983 మార్కులను సాధించారు. 2024 లో జరిగిన నీటి పరీక్షల్లో 720 మార్కులకు గాను 625 తెలంగాణ మెడికల్ కౌన్సిలింగ్ లో మొదటి రౌండ్లో గాంధీ మెడికల్ కళాశాలలో సికింద్రాబాద్లో ఎంబిబిఎస్ సీటు సాధించారు. కాలోజి నారాయణరావు విడుదల చేసిన నీట్ ఫలితాలలో 272 ర్యాంకు సాధించిన సునైనా రెడ్డిని ఆర్కిడ్స్ పాఠశాల యజమాన్యం పలువురు విద్యావేత్తలు ఈ సందర్భంగా అభినందించారు. మరో విద్యార్థిని డి సంజన నీట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 4148 ర్యాంకు సాధించి ప్రతిభను కనబరిచారు. సంజన కూడా ఇదే పాఠశాలలో పదవ తరగతిలో 10/10 జిపి సాధించి స్కూల్ టాపర్ గా నిలిచారు. శ్రీ చైతన్య కళాశాలలో చదువుకొని నీట్ పరీక్షల్లో 720 కిగాను 499 మార్కులతో మెడికల్ కౌన్సిలింగ్లో మొదటి రౌండులో సిద్దిపేట మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. దీంతో పాఠశాల యజమాన్యం పలువురు విద్యావేత్తలు విద్యార్థినులను అభినందించారు. ఆర్కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి వసంత ప్రథమ కుమార్తె సునైనా రెడ్డి అలాగే మరో విద్యార్థి తల్లిదండ్రులు శంకర్ యశోదల ప్రథమ కుమార్తె సంజన కూడా ఎంబిబిఎస్ సీటును సాధించి ప్రతిభను చాటారు. ఈ విషయమై **సూర్య దినపత్రిక** తో పాఠశాల ప్రిన్సిపల్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత స్థానాల్లో చూసే విధంగా వివిధ సబ్జెక్టులలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే ప్రత్యేక శిక్షణ ఇప్పించి పాఠశాలకు గుర్తింపు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పోచారం కాలువలో పడి యువకుడు మృతి

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.



పోచారం ప్రాజెక్టు కాలువలో పడి యువకుడు మృతి చెందిన ఘటన నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం., నాగిరెడ్డిపేట్ మండల కేంద్రానికి చెందిన గోరుకుల లక్ష్మణ్ (28) శనివారం వారి అమ్మమ్మ అంత్య క్రియలకు వెళ్లి తిరిగి వచ్చి ఇంట్లో వాళ్ల నాన్నతో చెప్పి పోచారం కెనాల్ లో స్నానం చేస్తానని వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం నాగిరెడ్డిపేట్ శివారులో పోచారం ప్రాజెక్టు కెనాల్ లో లక్ష్మణ్, మృతదేహం లభ్యమైనట్టు తెలిపారు. మృతుడు లక్ష్మణ్ స్నానానికై వెళ్లి ప్రమాదవశాత్తున నీటి ప్రవాహం అధికంగా ఉన్న కాలువలో పడి ఈత రాక నీట మునిగి చనిపోయినట్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

## కరాటే లో గోల్డ్ మెడల్స్...

భీమ్‌గల్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్

జాతీయ కరాటే పోటీల్లో భీమ్‌గల్ లిటిల్ ఫ్లవర్ స్టూడెంట్స్ గోల్డ్ మెడల్స్ సాధించారు. భారత్ షోటో కాన్ ర్యూ కరాటే డూ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ నెల 29న హైదరాబాద్ బంజారాహిల్స్ లో నేషనల్ లెవెల్ ఓపెన్ టూ ఆల్ స్టాల్ కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ 2024 పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో లిటిల్ ఫ్లవర్ స్టూడెంట్స్ కాటా విభాగం అండర్ 11 కేటగిరి లో జీ. అజంతా ప్రియ, కే. నవ్యశ్రీ, ఎస్. మోక్షిత, సీఎచ్. లాస్యశ్రీ, జీ. రసజ్ఞ, సీఎచ్. ప్రహర్షిత, జీ. కృతిక, డీ. బాలస్వామి, శ్రీహర్ష, రుశ్విక్, హార్దిక్, మణికంఠ, చందు, గౌరవ్ గోల్డ్ మెడల్స్ సాధించారు. అండర్ 12 విభాగంలో ఎస్. మోక్షిత, జీ. రసజ్ఞ, నవ్యశ్రీ, అజంతప్రియ బంగారు పథకాలు సాధించారు. టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ కే. విశ్వనాధ్, అన్సార్ అలీ వీరికి గోల్డ్ మెడల్స్ అందజేశారు. గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయ స్థాయిలో పేరు నిలిపిన స్టూడెంట్స్ ను సోమవారం పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ షఫీ, ఎండీ సనా, ప్రిన్సిపాల్ రాధకృష్ణన్ నాయర్, కరాటే శిక్షకుడు సురేష్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రకాష్ పాఠశాల సిబ్బంది అభినందించారు.



## అజ్మీర్ దర్గాను దర్శించుకున్న లింగంపేట్ యువకులు

లింగంపేట్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్

లింగంపేట మండల కేంద్రానికి చెందిన మైనార్టీ యువకులు సోమవారం అజ్మీర్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.మండల కేంద్రానికి చెందిన మమ్మద్ కాసిఫ్ లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన పదిమంది మైనార్టీ యువకులను ఈనెల 29 న రాజస్థాన్ లో ఉన్న అజ్మీర్ యాత్రకు పంపడంతో వారు అజ్మీర్ చేరుకొని ప్రత్యేక ప్రాంతంలో పాల్గొన్నారు.



## మహాజన సభ సమావేశం

బీబీపేట, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 30



మండల కేంద్రంలో సోమవారం నాడు ప్రాథమిక వ్యవసాయ కమిటీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన మహాజన సభ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ జిల్లా వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీపీ బాలమణి హాజర య్యారు. పలు అంశాలపై రైతుల తో సమావేశాలు జరిగాయి. గ్రామాల్లో సమస్యలను అధికా రుల ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు విన్నవించుకున్నారు. సమస్యలను తొందరగా పరిష్కరించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ మాజీ గ్రామాల సర్పంచుల, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎడపల్లిలో సాయిబాబా 14వ వార్షికోత్సవం.

ఎడపల్లి, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్




ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా మందిర 14వ వార్షికోవ వేడుకలను ఎడపల్లి ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయిబాబా మందిర 14వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుండే సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అర్చనలు, భక్తులు సాయిబాబా నామస్మరణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడపల్లి ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ., ఈ నెల 30-9-2024 నుండి 2-10-2024 వరకు వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీర్కూరు మండల వాసులు...

బీర్కూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 30





తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫలితాలలో సోమవారం రోజు ప్రకటించిన ఫలితాలలో బీర్కూరు మండలానికి చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయులుగా ఎన్నికైన అభ్యర్థులకు గ్రామస్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికైన వారిలో తేప్పల శ్రీకాంత్ జిల్లా 31 వ ర్యాంక్ తో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా, నగేష్ తెలుగు విభాగములో జిల్లా మొదటి స్థానంలో జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడిగా, రాజశేఖర్ జిల్లా 4 వ స్థానములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిగా సారిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గా ఎన్నికైనారు. వీరికి తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు అభినందించారు.

## పలు కుటుంబలను పరామర్శించిన రాష్ట్ర సహకార సంఘ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి.

కమ్మరపల్లి, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ : కమ్మర్పల్లి మండలం హసకొత్తూరు గ్రామంలో సోమవారం రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి హాసాకొత్తూర్ గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన బోర్గం గంగాధర్ అతని భార్య సుశీలను పరామర్శించారు. పత్రి రాజేశ్వర్ మరణించడంతో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. అలాగే పెద్ది నిఖిల్ అనే యువకుడు అనారోగ్యంతో కొద్ది రోజుల కిందట మరణించడంతో వారి కుటుంబానికి పరామర్శించి ధైర్యాన్ని చెప్పడం జరిగింది. అలాగే పాలెపు లింగం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ వెంట కమ్మర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట్ రవి, జిల్లా కిసాన్ కేత్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు మేకల క్రాంతి, జిల్లా సీనియర్ నాయకులు పడాల మల్లేష్, ప్రదీప్, ధర్మయ్య, సృజన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.




## నూతన ఎంఈఓ కి సన్మానించిన విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్



నసురులాబాద్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్

నూతనంగా ఎంపికైన నసారులాబాద్ ఎంఈఓ చందర్ కి తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాల, శాల్వలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., మండల పరిధిలో విద్యార్థి, విద్యార్థినిలకు ప్రభుత్వ పాఠశాలలో గాని ప్రైవేటు పాఠశాలలో గాని ఎటువంటి ఇబ్బందులు లేకుండా మండల విద్యాశాఖ అధికారిగా విద్యార్థి సంఘం జిల్లా నాయకునిగా మీరు మాకు, మేము మీకు సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉందామని తెలపడం జరిగింది.



## ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ట్రైనీ కలెక్టర్

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 30



మాక్లూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ)గా ట్రైనీ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఐఏఎస్ అధికారికి మండల అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల కార్యాలయం చుట్టూ తిరిగి పరిసరాలను పరిశీలించారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఐఏఎస్ అధికారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ (శిక్షణ ఐఏఎస్ అధికారి) మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముత్తెన్న,ఎంపీఓ శ్రీనివాస్,మండల విద్యాధికారి సత్యనారాయణ,ఆర్డబ్ల్యూఎస్ డిఈ గంగారాం, ఏఈ అనిల్, ఇరిగేషన్ ఏఈ దివ్యభారతి, జడ్పి అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాము.

భీమ్‌గల్ ,సెప్టెంబర్ 30 ,సూర్య మేజర్ న్యూస్



క్రీడలను ప్రోత్సహించేందుకు గాను క్రీడాకారులకు అండగా ఉంటామని సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షులు శెవ్వ అశోక్ అన్నారు. సోమవారం భీమ్‌గల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కు చెందిన 60 మంది క్రీడాకారులకు రూ 30 వేయిల విలువ గల క్రీడా దుస్తులను అందజేశారు. మండల స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను సర్వ సమాజ్ ఆధ్వర్యంలో దుస్తులను కొనుగోలు చేసి అందించడం జరిగిందన్నారు. క్రీడల్లో ఉత్సహంగా పాల్గొని విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సర్వ సమాజ్ కమిటీ ఉపాధ్యక్షులు సందు గంగదాసు, కోశాధికారి సందు మోహన్, గంగం నరేష్, ప్రధానోపాధ్యాయులు స్వామి, ఇంచార్జి లింబాద్రి, టీచర్స్ వాసుదేవ్, శేఖర్, రఘువాస్, బద్దం శివకుమార్, రామ్ రాజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జప్తి జాన్కంపల్లి ఊర చెరువు సర్వే రిపోర్ట్ ఇవ్వాలి.

### తహసీల్దార్ కు గ్రామస్తుల వినతి.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్



నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జాన్కంపల్లి ఊర చెరువును అధికారులు చేసిన సర్వే రిపోర్ట్ ను ఇవ్వాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి తరలి వచ్చారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్ రావు కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ ఊర చెరువు, చెరువు శిఖం భూములు కబ్జాకు గురవుతున్నందున చెరువును సర్వే నిర్వహించాలని గ్రామస్తులు సంబంధిత రెవెన్యూ అధికారులను కోరడంతో, మండల సర్వేయర్ అఖిలాష్, ,ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్ లు సంయుక్తంగా మే 22, 2024 నుంచి మే 24, 2024 మూడు రోజుల పాటు చెరువు సర్వే జరిపినట్లు వారు తెలిపారు. అధికారులు జరిపిన చెరువు సర్వే రిపోర్ట్ ను ఇవ్వాలంటూ స్థానిక తహసీల్దార్ కు ఎల్లారెడ్డి ఆర్డీవోలకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా, అధికారులు తమకు సర్వే రిపోర్ట్ ఇవ్వడం లేదని వారు వాపోయారు. అధికారులు తమకు సర్వే రిపోర్టు ఇవ్వాలని, అలాగే చెరువు హద్దులు గుర్తించి ట్రెన్చ్ ఏర్పాటు చేసి చెరువు కబ్జాకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన మత్స్య శాఖ సంఘం సభ్యులు, ఆయకట్టు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిసి బాలికల వసతి గృహం ఆవరణ లో బతుకమ్మ సంబరాలలో బాలికలతో కోలలు వేసిన హాస్టల్ మ్యాట్రిన్ విజయ శాంతి.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్





ఎల్లారెడ్డి బిసి సంక్షేమ బాలికల వసతి గృహం లో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా చేశారు వసతి గృహ బాలికలు ఉదయాన్నే లేచి ముస్తాబై రక రకాల పువ్వులతో బతుకమ్మ ను పేర్చి బతుకమ్మ,బతుకమ్మ ఉయ్యాలో అని పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ, కొలలు వేస్తూ బాలికలు నృత్యాలు చేస్తు సంతోషంగా బతుకమ్మ సంబరాలు చేశారు ,.అనంతరం మ్యాట్రీన్ విజయ శాంతి సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడారు ఆమె మాట్లాడుతూ పూలను పూజించే గొప్ప పండగ బతుకమ్మ పండగ. తెలంగాణ సాంప్రదాయానికి ఈ బతుకమ్మ పండగ ప్రతీక. అని అన్నారు ఆడబిడ్డలందరూ పుట్టింటికి చేరి. తీరొక్క పూలను సేకరించి. సంతోషంగా బతుకమ్మ పండగను జరుపుకుంటారు. బతుకమ్మ సంబరాలు మహాలయ అమావాస్య నాడు ప్రారంభమై ఆశ్వయుజ అష్టమితో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజులు తెలంగాణలో ఆడపడుచులు రోజుకో రూపంలో బతుకమ్మను కొలుస్తారనీ. తొమ్మిది రోజులు జరుపుకునే ఈ పండుగ వేడుకల్లో ఒక్క రోజు మినహా మిగిలిన మిగతా ఎనిమిది రోజులు ఒక్కో రకమైన నైవేద్యాన్ని సమర్పిస్తారనీ ఆమె పేర్కొన్నారు. రెండో రోజు అటుకుల బతుకమ్మ. ఆశ్వయుజ మాసంలో పాడ్యమి వచ్చే రెండో రోజును అటుకుల బతుకమ్మ అంటారు. అటుకుల బతుకమ్మ రోజున సప్పిడి పప్పు, బెల్లం ,అటుకులు నైవేద్యంగా పెడతారు. మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ.. విదియ లేదా ఆశ్వయుజ మాసం మూడో రోజున వస్తుంది. ఈ బతుకమ్మ రోజున ముద్దపప్పు ,పాలు, బెల్లంతో కలిపి బతుకమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. ఐదో రోజు అట్ల బతుకమ్మ. ఆశ్వయుజ మాసంలో ఐదవ రోజున అట్ల బతుకమ్మను తయారు చేస్తారు. ఈ రోజున గోధుమ అట్లు లేదా. బియ్యం పిండితో చేసిన అట్లను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఆరో రోజు అలిగిన బతుకమ్మ ఆశ్వయుజ మాసంలోపంచమినాడు ఆరో రోజున వస్తుంది. ఈ రోజు బతుకమ్మ అలకవోతుంది. కాబట్టి బతుకమ్మను పేర్చరు. ఎలాంటి నైవేద్యం పెట్టరు. చివరి బతుకమ్మ సద్దుల బతుకమ్మ వుంటుందని రక రకాల పిండి వంటలు చేస్తూ మహిళలు,యువతులు, పిల్లలు పెద్దలు అందరూ కలిసి ఒకే దగ్గర చేరి సంబరాల్లో మునిగి తెలిఫోతారని తెలిపారు ఈ కార్యక్రమం లో రాధ. స్వప్న, నస్రీన్ తో పాటు బాలికల తల్లి తండ్రులు పాల్గొన్నారు

## పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యా వనరుల అధికారి

బిక్కనూర్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్: మండలంలోని అయ్యవారిపల్లి, పెద్ద మల్లారెడ్డి గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలలో మౌలిక వసతులపై ఆయా పాఠశాలలో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్ననేషనల్ అచీవ్మెంట్ సర్వే ప్రాక్టీస్ టెస్ట్ సెకండ్ పరీక్షను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనాథ్, పెద్ద మల్లారెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన దేవి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.



## విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

లింగంపేట్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ : లింగంపేట్ మండలంలోని షెట్పల్లి సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సోమవారం రోటరీ క్లబ్ కామరెడ్డి వారి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించి నట్లు లింగంపేట్ వైద్యురాలు హిమబిందు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ., ఆకు కూరలతో కూడిన భోజనం ఎక్కువగా తీసుకోవాలని అదేవిధంగా క్యారెట్ విటామిన్ ఏ ఉన్న పండ్లు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇట్టి శిబిరంలో 154 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించగ 8 మంది విద్యార్థులకు అద్దాల కొరకు రిఫర్ చేయడం జరిగిందని ఒక విద్యార్థికి మెల్లకన్ను ఉన్నందున సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రమేష్,నేత్ర వైద్య సహాయ అధికారి హరికృష్ణరావు,హెచ్ఎం శేషయ్య,రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజ నర్సింహారెడ్డి,సెక్రెటరీ హరి,మెంబర్ శంకర్,స్థానిక మహిళ ఆరోగ్య కార్యకర్త సాలవ్వ ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## విజేతలకు బహుమతుల ప్రధానం

భీమ్గల్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:

భీమ్గల్ మండల అంతరపాఠశాల క్రీడల్లో భాగంగా విజేతలకు బహుమతులను అందజేశారు. అథ్లెటిక్ విభాగంలో వాలీబాల్ అండర్ 14 బాలుర విభాగంలో మొదటి విజేతగా కృషి పబ్లిక్ స్కూల్, ద్వితీయ బహుమతి శ్రీ సరస్వతి విద్యా మందిర్ నిలిచాయి. విజేతలకు శివ సాయి ఆసుపత్రి ఎండీ సాయి కుమార్, క్రిటికల్ కేర్ డాక్టర్ అనిల్ కుమార్, క్రీడల కన్వీనర్, మండల విద్యాశాఖ అధికారి స్వామి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పీఈటీఎం అధ్యక్షులు విద్యా సాగర్ రెడ్డి, ఆర్గనైసింగ్ సెక్రటరీ రమణ మూర్తి, ఎడ్ల శేఖర్, రాస దయాకర్, వాసుదేవ్, లింబాద్రి, వినోద్ కుమార్, శివకుమార్, వినోద్ సాగర్, అజిత్ రెడ్డి పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి నీటి పారుదల శాఖ ఏ ఈ శ్రీకాంత్ బదిలీ.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోనీ నాగిరెడ్డి పెట్ నీటిపారుదల శాఖ ఏ ఈ శ్రీకాంత్ శనివారం బదిలీ అయ్యారని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఏ ఈ శ్రీకాంత్ మూడు సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి మండలంలోని నాగిరెడ్డిపేటలో నీటి పారుదల శాఖ ఏ ఈ గా విధులు నిర్వహిస్తూ, ఎల్లారెడ్డి నీటి పారుదల శాఖ కార్యాలయం లో ఇంచార్జ్ ఏ ఈ గా విధులు నిర్వహించారని గత శనివారం హైదరాబాద్ కు బదిలీ అయ్యారని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఏఈ శ్రీకాంత్ ను సూర్య మేజర్ న్యూస్ సోమవారం సాయంత్రం చరవాణిలో సంప్రదించగా శనివారం హైదరాబాద్ బదిలీ అయినట్లు ఆర్డర్స్ వచ్చాయని సోమవారం రిలీవ్ అయ్యానని తెలిపారు. కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ సోమవారం బదిలీపై హైదరాబాద్ తరలి వెళ్లారనీ తెలిపారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరు రాలేదని నీటిపారుదల శాఖ అధికారులు తెలియజేశారు.



## బస్టాండ్ లో మౌలిక వసతులు కల్పించాలి

బిక్కనూర్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ లో మౌలిక వసతులు కల్పించాలని, అన్ని ఆర్టీసీ డిపోలకు చెందిన బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా సమాచార హక్కు చట్టం ప్రతినిధి గంగల రవీందర్ ఎమ్మార్వో శివప్రసాద్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. బస్టాండు ఆవరణలో మూత్రశాలలు లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, బస్టాండ్లో మూత్రశాలలతో పాటు ప్రయాణికులకు అన్ని వసతులు కల్పించాలని, ప్రతి బస్సు బస్టాండ్ లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, సమాచార హక్కు ప్రతినిధులు అంబాల సాయి నిఖిల్, కర్రోళ్ల రాజు ఉన్నారు.



## వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా అంగన్వాడి ఆధ్వర్యంలో వృద్ధులను గౌరవించాం.

### సూపర్వైజర్ కొమరవ్వ

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 30

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డ్ లింగాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ కేంద్రం లో సోమవారం వయో వృద్ధుల దినోత్సవం నిర్వహించి, అంగన్వాడీ పిల్లలతో గ్రామానికి చెందిన వృద్ధులకు కరచాలనం చేయించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైసర్ కొమురవ్వ వయోవృద్ధులను ప్రతి ఒక్కరు గౌరవించడం నేర్చుకొని ఆదరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఉమారాణి, లలిత, కల్పన పద్మ, ఆయాలు పాల్గొన్నారు.

